Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

# ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 18-9-42 ★ No. 158

# భారతశాసనసభలో నిర్బంధవిధానఖండన

## మహమ్మదీయ సభ్యుల ప్రసంగములు

### పత్రికా నిరోధములపై నియోగిగారి విమర్శ

### జాతీయవాంఛితమును సఫలము జేయవలెనను కోరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:—

**దేశమునందలి ప్రస్తుత స్థితిగతులనుగూర్చి భారతశాసనసభలో నేడు మరల చర్చ ప్రారంభమయ్యెను. భారతదేశ మెట్రిపోలిటను (క్రైస్తవమత గురువు) అధ్యక్షుని గ్వాలరీలో నుపవిష్టుడైయుండి చర్చను శ్రద్ధగా విను మండెను.**

#### ప్రధానసమస్యపై భేదములేదు

చర్చను ప్రారంభించుచు డా॥ జయుద్దీన్ గారిట్లు చెప్పిరి:—

ప్రధానసమస్యయగు స్వాతంత్ర్యము విషయమై కాంగ్రెసుకును లీగుకును భేద మేమియు లేదు. జాతీయప్రభుత్వములో సమానత్వము, స్వయం నిర్ణయాధికారము నుండవలెనని లీగుకోరుచున్నది. కాంగ్రెసువారు మెజారిటీ పరిపాలనము కోరుచున్నారు. కాంగ్రెసువారు ప్రత్యక్షచర్య మూలకముగా స్వాతంత్ర్యము సాధింపవలెనందురు. లీగువారు సక్రమపద్ధతులవల్ల సాధింపవలెనను చున్నారు. లీగును, ఇతర అల్ప సంఖ్యాక సంఘములను తృప్తిపరుపకుండ కాంగ్రెసు జాతీయప్రభుత్వ మేర్పరుపజాలదు.

కాంగ్రెస్ నాయకుల నరెస్టు చేయుటకు పూర్వము ప్రభుత్వము రాయబారములకై సర్వ ప్రయత్నములు చేయవలసియుండెనని కొందరనుచున్నారు. కాని రాయబారములనుసాకు చెప్పి కాంగ్రెసువారు పూర్తిగా సన్నాహములు చేసుకొనుచుండి రని స్పష్టమైనది. కొన్ని రాజకీయసంస్థలు విద్యార్థులను ప్రచారమునకై ఉపయోగించుకొనుచుండుట శోచనీయము. కొందరు ఉపాధ్యాయులు గూడ రాజకీయములలో ప్రవేశించుట శోచనీయము.

#### కాంగ్రెసు అనామకమైన సంస్థకాదు

సర్. ఏ. హెచ్. గజ్నవీగారిట్లు చెప్పిరి:—

కాంగ్రెస్ వైఖరిని ఖండించినవారిలో నేను ప్రథముడను, ఐనను, కాంగ్రెసు అనామకమైన దని చర్చిలుచెప్పిన మాటలతోనే నెంత మాత్రము ఏకీభవింపను. గాంధిగారు, జిన్నాగారు చేసిన తప్పునే బ్రిటిష్ ప్రభుత్వము గూడ చేయుచున్నారు. కాంగ్రెసుదేశమున కంతటికి ప్రతినిధియని కాంగ్రెస్‌వారను చున్నారు. లీగు మహమ్మదీయులందరి ప్రతినిధియని లీగువా రనుచున్నారు. ఇరువురు చెప్పినది తప్పే. తన పీఠమును బట్టి ఒకసారి గాంధి కోర్కెలు సబబైనవనియు, మరియొకసారి జిన్నా కోర్కెలు సబబైన వని చర్చిలనుచున్నాడు. లీగును అనుసరించని అనేకపార్టీలున్నను లీగే మహమ్మదీయుల ప్రతినిధి సంస్థయని యిపుడు చర్చిలు అనుచున్నాడు. పెద్దపార్టీలను మాత్రమే పరిగణింపరాదు అన్ని పార్టీలను పరిగణింపవలెను. అందరు స్వాతంత్ర్యము కోరుచున్నారు. పద్ధతులలో మాత్రము భేదము కలదు. జాతీయ ప్రభుత్వము కావలె నని దేశ మంతయు కోరుచున్నారు.

#### అధికారము భారతీయులపరము చేయవలెను

బ్రిటెను ఉద్దేశ్యములయం దెవ్వరికిని నమ్మకములేదు. భారతీయు లందరు హృదయపూర్వకముగా తోడ్పడవలసినచో నిజమైన అధికారమును ప్రజల హస్తగతముచేసి ఈ యుద్ధమును ప్రజలయుద్ధము చేయవలెను. ధనవంతులు, పారిశ్రామికులు కాంగ్రెసును పోషించుచున్నారని ప్రధాని చెప్పిన మాటలు సత్యముకావు. వీరు యుద్ధమునకు తోడ్పడుచున్నను ఆర్థిక స్వపరిపాలనమున కత్యవసరమగు రాజకీయస్వాతంత్ర్యము కోరుచునేయున్నారు. యుద్ధప్రయత్నములో హృదయపూర్వకముగ తోడ్పాటు లభించుటకుగాను ప్రజలకు ఉత్సాహము కలిగింపవలె నని వారు కోరుచున్నారు. బ్రిటెను ఉదారముగా ప్రవర్తించి, మర్యాదగా పరిపాలనాధికారమును భారతీయులకు సంక్రమింపజేయవలెను.

#### రాజీపడవలెనని అన్నిపార్టీలను కోరవలెను

లాల్ చందు నెవ్రాయిగారిట్లు చెప్పిరి:—

తమసలహాను రాజప్రతినిధి నిరాకరించుట లేదని కార్యవర్గమునందలి భారతసభ్యులు చెప్పిరిగదా? రాజప్రతినిధి కిప్పుడు వారే మి సలహా యిచ్చుచున్నారో, అన్నిపార్టీలు కలిసి రాజకీయసమస్యను పరిష్కరించుటకు వారెట్టి సహాయము చేయుచున్నారో వారిముఖతః వినగోరుచున్నాను. సింధులో నిర్బంధవిధాన మనుసరింపబడుచున్నట్లు తెలియవచ్చినది. ఇందు విషయమై సింధుప్రభుత్వము గావించిన విచారణ తృప్తికరముగా లేదు. న్యాయ విచారణ గావింపవలెను. అన్ని పార్టీలవారును సమాజశ్రేయమై దేశసమస్యలను పరిష్కరించుకొనవలెనని రాజప్రతినిధి అన్నిపార్టీలకు ఆహ్వానము పంపవలెను.

#### కాంగ్రెసు వైఖరిపై సర్ కాన్జీ విమర్శ

సర్ కాన్జీ జహాంగీరుగారిట్లుచెప్పిరి:—

కాంగ్రెసు దేశములో అతి బలీయమగు సంస్థయైనను దేశమంతటికిని ప్రతినిధికాదు. ముస్లిమ్‌లీగు మొత్తమునిగాద మహమ్మదీయుల అభిప్రాయము ప్రకటించు సంస్థయే క్రిప్సుసూచనపై కాంగ్రెసు గావించిన తీర్మానమును లీగువారు పూర్తిగా నామోదింపలేదు. ఆగస్టు 8 తీర్మానమువల్ల కాంగ్రెసువా రేమి సాధింపదలచిరి? శాసనోల్లంఘనము బహిరంగతిరుగుబాటని కాంగ్రెసువా రనుచున్నారు. ఈ తిరుగుబాటువల్ల వారు బ్రిటిషువారిని పంపివేసి తామే అధికారములోనికివచ్చుచో తరువాత లీగు మున్నగుపార్టీలు యిస్టాపూర్తిగా కాంగ్రెసుకు తోడ్పడునా? తోడ్పడవలె ననియే కాంగ్రెస్ ఉద్దేశ్యమగుచో తిరుగుబాటుకు పూర్వమే అందరిసహాయము వారికలగకొనక పోయిరి.

(సర్దార్ శాంతసింగు: బ్రిటిషువా రుండుటవల్ల)

సర్ కాన్జీ: తమలో విభేదములు కలిగింపవలెనని మూడవవారుతయారుగానున్నప్పుడు రెండుపార్టీ లెప్పుడైనను విడిపోదురా? ఇట్టి సంగతి యెప్పుడు జరిగినట్లు నాకు తెలియదు. కాంగ్రెసు కార్యక్రమము హరిజనోద్ధారణియు, ప్రభుత్వమువారు కాంగ్రెస్‌వారి కోర్కెల నంగీకరించుట కది సాధనభూతమనియు సర్దార్ పటేలుగారు చెప్పియుండిరి. సమ్మెలు మున్నగువాని విషయమై గూడ సర్దారు ప్రసంగించెను. దౌర్జన్యము లేకుండ నిది యంతయు సాధ్యమగునని కాంగ్రెస్‌వారిట్లు తలచిరి? ప్రభుత్వమువారు నిర్బంధ విధానము నవలంబించుచున్నారని యనుచున్నారు. బొంబాయి, మద్రాసులలో కాంగ్రెస్ ప్రభుత్వములవారు చేసిన దేమి?

#### ప్రభుత్వమువారికి ఐరోపీయులతో డ్రామా

ఐరోపీయగ్రూపు డెప్యుటీ నాయకుడగు గ్రిఫిత్సుగారు తన సహజసామర్థ్యముతో నుపన్యసించుచు నిట్లు చెప్పెను:—

ఈమారు ప్రభుత్వమువారు కఠినముగా ప్రవర్తించి అల్లరుల నడంచుట కవసరమైన చర్య గైకొన్నందుకు నేను కృతజ్ఞుడను. ప్రభుత్వమువారు గైకొన్న చర్యను ఐరోపీయగ్రూపువారు హృదయపూర్వకముగా నామోదించుచున్నారు. కొన్ని సందర్భములలో ప్రభుత్వమువారు ముందే చర్యగైకొనవలసినది. కొన్ని పత్రికల విషయమై చర్యగైకొనుటలో ప్రభుత్వమువారు బలహీనతజూపిరి. మొదటి రోజులలో పత్రికలను నియమించుటలో ప్రభుత్వమువా రెక్కువ దృఢత్వము చూపియుండినచో, తరువాత జరిగిన సంఘటనలు జరుగకుండా నుండెడివి.

#### అల్లరులకు ప్రభుత్వవిధానమే కారణం

నిమ్నజాతుల నాయకుడగు రావు బహద్దూర్ శివరాజ్ గారిట్లు వక్కాణించిరి:—

కాంగ్రెసు ఉద్యమము జనసామాన్యోద్యమ మని చెప్పుట పొరబాటు. మహమ్మదీయులు, షెడ్యూల్డు తరగతులు కాంగ్రెసు వుద్యమములో చేరియుండలేదు. కాంగ్రెసు సంతృప్తిపరచుటకై ప్రభుత్వమువారవలంబించుచుండిన పద్ధతియే ప్రస్తుత అల్లరులకు కారణము. ఇదివరకు కలిగిన అనుభవమునుబట్టి, ప్రభుత్వమువారిని లొంగదీసి, తమ ఉద్దేశ్యములను నెరవేర్చుకొనవచ్చునను నమ్మకముతో కాంగ్రెసువా రుండిరి. కాంగ్రెసును, లీగును సంతృప్తిపరిచి, తక్కినపార్టీలను వదలివేయుట ప్రభుత్వమువారి యుద్దేశ్యమై యుండెను. న్యూఢిల్లీలో సర్ స్టాఫర్డు క్రిప్సుగారవలంబించియుండిన వైఖరియే యిందుకు నిదర్శనము.

#### కాంగ్రెసుయెడల నౌమెనుగారి కృతజ్ఞత

ముస్లిమ్‌లీగు సభ్యుడగు నౌమెనుగారిట్లు చెప్పిరి:—

బీహారులో జరిగిన అల్లరులను తీవ్రముగా ఖండింపవలసి యున్నది. అల్లరిజేసినవారిని కాంగ్రెసువారు పట్టి యివ్వనందుకు నాకు ఆశ్చర్యము కలుగుచున్నది.

పండిత మైత్రా:—కాంగ్రెసువారు జెయిలులోనున్నారు.

నౌమెను: ఈ అల్లరులకు కాంగ్రెసే కారణమని ఒప్పుకొనుటకు తగినంతమంది వెలువలనున్నారు. అనేక కారణములవల్ల ఈ సందర్భమున ముస్లిములు తటస్థముగానున్నను, కాంగ్రెసువారు ముస్లిములను యిబ్బందిపెట్టనందుకు నేను కృతజ్ఞత దెలుపుచున్నాను. స్వయంనిర్ణయ సూత్రమును కాంగ్రెస్ అంగీకరింపక పోవుటచే ఈ ఉద్యమములో మహమ్మదీయులు చేరలేదు. ఈవిధముగానే పరిపాలనాధికారములో తగిన పాలుపంచుటకు బ్రిటిషు ప్రభుత్వమువారుగూడ నిరాకరించిరి. దేశములో పోలీసు శిబ్బంది తగినంతగాలేదు. ప్రతి పోలీసుస్టేషనులో అభిమతము 10 మంది కైనను ఆయుధములుండవలెను.

#### కాంగ్రెసువారి కవకాశమొసంగవలెను

ఏపార్టీకినిజెందని కాజీగారిట్లు చెప్పిరి: తమ వైఖరిని సమర్థించుకొనుటకు కాంగ్రెసువారి కవకాశ మొసంగకుండ, కాంగ్రెసును ఖండించుట తప్ప. లా, ఆర్డరు నిర్వహణకు సరికై ప్రభుత్వమువలంబించు పద్ధతులను సమర్థింపవచ్చునుగాని అవసరమైన వానికంటే ఎక్కువ బలప్రయోగము చేయుచో ప్రభుత్వమును సమర్థింపవీలులేదు. నా సవరణ కాంగ్రెసుకు ఆధిక్యత కోరుటలేదు. సభలోను, వెలుపలను కాంగ్రెసువారిపై అనేక ఆరోపణలుజరిగెను. ఈఆరోపణలకు ప్రత్యుత్తర మొసంగు నవకాశము కాంగ్రెసు సభ్యుల కొసంగవలె నని నా సవరణ అభిప్రాయము.

#### ప్రజలు ఒడంబడికకు రావలెను

ప్రభుత్వ నియోజిత సభ్యుడగు సర్ అహమ్మద్ నవాజ్ ఖానుగారిట్లు చెప్పిరి:—

బ్రిటిషు ప్రభుత్వము అధికారమును ప్రజల హస్తగతము చేయుట కిష్టపడకున్నదను అనుమానమే ప్రస్తుత దుస్థితికి కారణము. బ్రిటిషు ప్రభుత్వమువారు తమ వైఖరిని స్పష్టము చేసియున్నారు. ఇప్పుడు భారతదేశప్రజలు ఒడంబడిక కుదుర్చుకొని యీ అధికారమును బ్రిటిష్‌వారినుండి లాగుకొనవలెను.

#### ప్రభుత్వవైఖరికి నియోగిగారి అసమ్మతి

నేషనలిస్టుపార్టీ సభ్యుడగు కే. సి. నియోగిగారిట్లు చెప్పిరి:—

ప్రస్తుత స్థితిగతులకు కారణములు తెలిసికొనవలెనన్న రెండువిషయములు గ్రహింపవలసియున్నది. యాపజ్జీవము భారతదేశాశయములకు బద్ధశత్రువైన చర్చిలు బ్రిటిషు ప్రధానిగా నుండుట మొదటిది. అభివృద్ధి నిరోధకములగు డైహార్డులు భారతదేశమునందు అధికారమును గుత్తగొని యుండుట రెండవది.

#### ప్రజలలో అశాంతి

తప్పు కాంగ్రెసుదేయని హోంమెంబరు చెప్పెనుకాని అలహాబాదు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానమునకు పూర్వము దేశములో వ్యాపించియుండిన ప్రభుత్వ ప్రతికూలభావమును హోంమెంబరు సరళపరచకపోయెను. ఆహార పదార్థములు చాలినంత లేకపోవుట, వైద్యసహాయము సరిగా లేకపోవుట, చాలమంది బీదలను, అజ్ఞానులను ఇతరప్రదేశములకు పంపివేయుట ఈ అసంతృప్తికి, అశాంతికి కారణములు. వీనికి అనేక శాఖలాలు కలవు. కొన్నింటిని నేను ప్రభుత్వమువారికి తెలిపియే యుంటిని. ఇది యిట్లుండ, బర్మానుండి అనేకమంది ప్రజలు యీ దేశము వచ్చి, అచ్చట ప్రభుత్వమువారు భారతీయులకు కలిగించిన కష్టములను, ప్రభుత్వమువారి జాత్యభిమానమును నెల్లడించిరి. కాంగ్రెసువారు నిరాశాపూరితులై చేసిన తీర్మానమునకు కాంగ్రెసు నాయకులు అరెస్టయిన తరువాత జరిగిన అల్లరులకు ఈ అశాంతియే కారణము.

#### ప్రభుత్వమువా రవలంబించిన వైఖరి

దౌర్జన్యములను, ద్రోహతలంపులో ఆస్తికి నష్టముచేయు పనులను సరళనువారందరు ఖండించుచునే యున్నారు. కాని దౌర్జన్యమును, ద్రోహకార్యములను అణచివేయుచున్నామను సాకుచెప్పి అక్షరాజ్యములవారి కారోపించుచున్న క్రూరకార్యములను ప్రభుత్వమువారు చేయుచున్నారు. కొద్దిమంది తప్పిదమునకై యావత్సంఘమునకు శిక్షలువిధింపబడుచున్నవి. సామూదాయిక జరిమానాలను ప్రభుత్వమువారు విధించుచున్నారు. పత్రికలపై తీవ్ర నిర్బంధవిధానము అమలు చేయబడినది. ప్రభుత్వమువారు అంగీకరించిన వార్తలుతప్ప తక్కినవార్తలు భారతదేశములోగాని, ఇతర దేశములలోగాని పత్రికలలోపడు నవకాశము లేదు. ఇదివరకు ప్రభుత్వమువారు వార్తాప్రచురణమునందు పత్రికలవారి సలహా గైకొనుచుండిరి. కాని యిప్పుడు ఆపద్ధతి మానివేసి పత్రికలలో వార్తలు ప్రచురింపకముందే అధికారులు వానిని పరిశీలించుపద్ధతి నేర్పరిచిరి. సైనిక కారణములను సాకుచెప్పి భారతదేశమున కనుకూలమైన వ్యాఖ్యలను బ్రిటను, అమెరికా, చీనాలనుండి రాకుండ చేయుచున్నారు. ప్రతికూల వ్యాఖ్యలను పుష్కలముగా రానిచ్చుచున్నారు. పరిశీలన చేయువారి భారినుండి తప్పించుకొనుటకై కొందరు విదేశీయపత్రికాప్రతినిధులు చంకీంగుకు వెళ్లిపోవలసినవారైరి.

ఇంతటితో నేటిచర్చ పరిసమాప్తమయ్యెను రేపు మరల చర్చ జరుగును.

#### రేపు అణే, అంబేద్కరుగారలు మాట్లాడవచ్చును

రేపు చర్చలో సభానాయకుడు అణేగారును, కార్మికశాఖ సభ్యుడు అంబేద్కరుగారు మాట్లాడవచ్చునని తెలియుచున్నది. లీగు, ఇండిపెండెంటు నేషనలిస్టు పార్టీ ప్రతినిధులుగూడ మాట్లాడవచ్చును.

(అ. ప్రె.)

## వార్తల పరిశీలన

### సింధుప్రభుత్వంవారి వుత్తరువు

కరాచీ, సెప్టెంబరు 17:—

సింధు రాష్ట్రంలో వార్తా పత్రికలలో కాంగ్రెసు వుద్యమమునకు సంబంధించిన వార్తలను ప్రకటించుటను గురించి సింధు రాష్ట్ర ప్రభుత్వంవా రీలాగు వక్కవుత్తరువును చేశారు. "ఇటువంటి వార్తలను పరిశీలించుటకు వక అధికారిని నియమించాము. అతడు నిర్ణయించిన స్థలములోను కాలములోను ఈవార్తలను ముందుగా అతనికిపంపవలెను. బొంబాయిలో ఆగస్టు నెల 8వ తేదీని జరిగిన భారతజాతీయ కాంగ్రెసు సంఘ సభలో సత్యాగ్రహ తీర్మానమామోదించబడెను. అప్పటినుంచిన్నీ దేశమంతటా అల్లరులు జరుగుతూ వున్నాయి. వీటినిజరుపుటకు కాంగ్రెసు సంఘంవారు అనుమతి నిచ్చారా లేదా అనే విషయము మనకిప్పుడనవసరము. ఈ అల్లరులకున్ను వీటినడించేయుటలో దొరతనమువారు జరుపుతున్న చర్యలకున్ను సంబంధించిన వార్తలన్నిటిని ఈ వుద్యోగికి ముందుగా పంపవలెను. అతడు అనుమతిన్నిస్తే గాని వీటిని వార్తాపత్రికలలో ప్రకటించగూడదు. (అ. ప్రె)

## జపాను నావలనష్టం

### పసిఫికులో మిత్రమండలి చర్యలు

### పోర్టు మార్స్‌బీకి 32 మైళ్ల దూరంలో సంకుల సమరం

లండను, సెప్టెంబరు 17:—

ఇదివరకు కోల్పోయిననావలు గాక మారప్రాచ్యంలో జపానువారు మరిఎనిమిది నావలను పోగొట్టుకున్నారు. ఈ ఎనిమిదీ మునిగి వేయబడినవి ఐనా అయియుండాలి లేదా చెడగొట్టబడైనా వుండాలి- అని వాషింగటన్ ప్రకటన.

వాషింగటను నౌకాశాఖవా రీక్రిందిప్రకటను చేశారు. "మారప్రాచ్యం యుద్ధపైపెడ్ స్టేట్సు జలాంతర్గాములు శత్రునష్టాలను గురించి ఈ క్రిందివివరాలు తెలియజేశారు. రెండు పెద్ద ఫ్రైటరు నావలు ముంచివేయబడినవి. ఒక మీడియం ఫ్రైటరు, ఒక పెట్రోలు బోటు ముంచివేయబడినవి. ఒక పెద్ద టాంకరునావ దెబ్బతిని, తగలబడ్డది. ఒకపెద్ద ఫ్రైటరు నావ చెడగొట్టబడింది. ఒక పెద్ద ట్రాన్స్‌పోర్టు నావ, ఒకసామాను ఓడా దెబ్బతిన్నవి. ఈ నష్టాలు ఇదివరకు ప్రకటించబడలేదు. సోలమన్ దీవుల యుద్ధానికి ఈ నష్టాలకూ సంబంధం లేదు.

#### మొత్తం జపానునష్టాలు

శత్రువు నష్టపడిన ఈ ఎనిమిదినావలతో చేరి గత 24 గంటల్లో అమెరికనుల దెబ్బలకు గురియైన జపాను నావల సంఖ్య 18. యు. స్టేట్సు యుద్ధనావలకు, ముఖ్యంగా జలాంతర్గాములకూ, విమానాలకూ, గురియైన జపానువారి నౌకలమొత్తం సంఖ్య యిప్పటికి 272. ఇక అమెరికనుల నష్టం మొత్తం యావత్తూ 58 మాత్రమే.

### పోర్ట్ మార్స్‌బీకి 32 మైళ్లలో యుద్ధం

ఓవన్ స్టాన్లీ ప్రాంతంలో ఉభయపక్షాల యొక్క ప్రధానసేనలు ఎదుర్కొంటున్నవని జనరల్ మాక్ ఆర్థరు ప్రతినిధి నేడు (గురువారం) చెప్పారు. పోర్ట్ మార్స్‌బీకి 32 మైళ్ల దూరంలో పోరాటం తీవ్రంగా సాగుతున్నది. మిత్ర వైమానికదళం, నేల మీద వుండే మిత్రసేనలకు రక్షణయిస్తూ జపానుసైన్యాలను సరఫరాలను చెండాడుతున్నవి.

మనోజ్ఞమైన ముఖలావణ్యమును మీ రేల పొందగూడదు!

మీరు యీసూత్రమును, అనగా ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సు పుచ్చుకొనవలె ననునది ఆచరించినచో—శరీరారోగ్యమువలన శరీరమునకు అందముకల్గి మీ చర్మము మనోజ్ఞముగా నుండును.

బైల్ బీన్సు రక్తములోని కల్మషములను తీసివేసి, రక్తమును వృద్ధిపరచి రక్తనాళములను పోషించి ఇతరలోపములు మొదలగువాటిని పోగొట్టును. మీరు అందమయిన శరీరము కావలెనని యున్న నేటి రాత్రినుండియే బైల్ బీన్సు సేవించుడు.

ప్రతిదినము 1,000,000కు పైగా బైల్ బీన్సు అమ్మబడుచున్నవి. మంగులవర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు. ఖరీదు ఒక్కసీసా రూ. 1/- ఉచితమాదరీలకు వ్రాయుడు. పోస్టేజికి ఒకఅణా చీటి పంపవలయును.

దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:— బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, అందమును కల్గజేయును.

BILE BEANS

బైల్ బీన్సు మిమ్ములను ఎక్కువ అందపరచును.

చార్‌మినార్ పాలిషు ముక్కితప్రశస్తమైనది

FRENCH POLISH FOR POLISHING FURNITURE MADE FROM DENTURED SPIRIT SIMPLEX CHARMINAR BRAND TRADE MARK REGD. MANUFACTURED BY: E. P. CO. SIMPLEX D.

నైజాము డొమినియనులకు సోల్ యేజంట్లు

నైజాం ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.



## పుస్తకములు

మనవక్షిత - డ్రైవర్ - కొనాను రూ. 4-0-0
మహాపురుషుల జీవితములు ,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యనవరాము ,, 2-0-0
మూడు బళ్ళకొనువారికి రు. 6-0-0 మాత్రమే పోస్టేజి రు. 1-6-0 వేరు.
వి. వి. సత్యశర్మ, గుర్జాగ్రహారం, బెజవాడ.

## మునసబ్ పరీక్ష పుస్తకములు

క్రొత్త మునసబుల పరీక్షా ప్రదర్శిని, మొదటి, రెండవ భాగములు, సూచనలుగా రీప్రింటు చేయబడి, అమ్మకమునకు సిద్ధముగా నున్నవి. వలయువారు.
అడ్రసు:—బాలేమర్తి నాగభూషణరావు,
ఆరంబలుపేట, గుంటూరు.

## కావలెను

డిల్లాబోర్డు ఉన్నత పాఠశాలలలో
ఖాళీగా నున్న నెలకు రు 65-0-0 ల వేతనముపై ఒక గుమాస్తా (ఫీజిక్స్) యల్. టి. లేక బి. యి. డి. కావలెను. దరఖాస్తులు తక్షణమే పంపుకోవలయును.
(సం.) బి. వి. సుబ్బారెడ్డి,
ప్రెసిడెంటు, కర్నూలుజిల్లాబోర్డు.

## పెండరులు

### మద్రాసు కార్పొరేషను

కార్పొరేషన్ కన్సర్వెన్సీ కాంటిల్ డిపోలకు 1-10-42 లగాయతు ఆరు నెలలవరకు 30,00,000 పౌనుల వరిగడ్డి, 2,00,000 పౌనుల వేరుశనగ నూనెపిట్టు సరఫరాచేయుటానికి 1942 సెప్టెంబరు 26 వ తేదీ సాయంత్రం 3 గం॥లవరకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారికి రిపన్ బిల్డింగ్సులో వారి ఆఫీసునందు పెండర్లు దాఖలు చేసికోవచ్చును.
వరిగడ్డికి పెండరుఫారాలు ఫారం 1 కి రు 1/- చొ॥న మద్రాసు కార్పొరేషను హెల్తు ఆఫీసరుగారివద్ద చెల్లించి తీసుకోవచ్చును. డిపాజిటుక్రింద రు 500/- లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రశీదును ప్రతిపెండరుతోను పంపాలి. 2 వ అయిటమునకు మచ్చు పంపవలెను.
పెండరుదారులు తమ ఆస్తులువగైరా వివరాలతో ఆర్థికస్థితిని తెలుపుతూ ఒక స్టేటుమెంటును దాఖలు చేసుకోవలెను.
మద్రాసుకార్పొరేషన్ } బి. పుల్లారెడ్డి,
ది 16—9—1942. } కమీషనరు.

## నోటీసు

బెజవాడ సబుకోర్టులో
O. S. 15/42.
వాదులు:— పెద్దపోలు లక్ష్మీనారాయణ వగయిరా.
ప్రతివాదులు:—ధనేకుల చినవెంకటప్పయ్య వగయిరా.

ఈ నెలబరులో దావాఆస్తి యున మలకపురు గ్రామంలోని చింతలతోట ధర్మనదానమునకు స్కీము ఏర్పాటు వగైరాల నిమిత్తం దావాచేయుగా 11-వ ప్రతివాది అయిన మోపర్తి వెంకయ్యభార్య వెంకట రత్నమ్మ 16 కంభాయల్లమంద 17 షేక్ చినబాల్లకూ దావాసమ్మనులు యిదివరలో చాలాపర్యాయములు కోర్టుద్వారాను, పోస్టు ద్వారాను చేసిన సమాతీసుకొనక త్రిప్పిపోయుచున్నందున Publication నిమిత్తం ది 23-9-42 తేదీకి వాయిదా వేయబడినది. గనుక పై ప్రతివాదులకు యీదావా విషయమై ఏదయినా ఆక్షేపణ లున్నయెడల ది 23-9-42 తేదీన ఉదయం 11 గంటలకు బెజవాడ సబుకోర్టువారిముందు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల సదరు తేదీన వారిని ఎక్సుపార్టీగా విచారించి తగినట్లు ఉత్తరువులు చేయబడునని తెలుసుకోవలెను.
గడ్డమణుగు రాఘవరావు,
వకీలు.

## ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)
మాప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సన్నిపాతజ్వరములకు సంజీవని)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగములకు పారదోలునది)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.
*Consulting Physician:—*
ఆయుర్వేదభూషణ సం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

## గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపద శు॥ దశమి
1942 సం॥ సెప్టెంబరు 19 శనివారం
శ్రీ సం ఉ 6-32 వరకు తె 4-7 వ్రు॥ సా 5-43 వర్జ్యం రా 1-14 ము 2-44 కు.
శు॥ ఏకాదశి సెప్టెంబరు20ఆదివారం
ఆ॥ సం॥ 1-49 ఉ॥ సా 4-8 వర్జ్యం రా 7-56 ము 9-26 కు.

# ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 18 తేది శుక్రవారము

## రాజప్రతినిధి నిరాకరణ

భారతదేశమునకు స్వపరిపాలనాధికార మొసగి, రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు బ్రిటిషు ప్రభుత్వము యెంతయో ఆతురతతోనున్నదనియు, భారతీయులలో వ్యాపించియున్న తీవ్ర మగు విభేదములే బ్రిటను భారతదేశమున కిపుడు స్వపరిపాలనాధికారమును ప్రసాదించుటకు ప్రబలమగు ప్రతిబంధకముగ నున్నవనియు, చర్చిలు ప్రధానియు, ఎమరీమంత్రియును గూడ ఇటీవల పార్లమెంటునందు జరిగిన చర్చలో ప్రపంచమునకు చాటుటకు చాల ప్రయత్నించిరి. ఎమెరీగారు సందర్భమున, "భారత దేశమునందలి సద్భావప్రేరితులగు రాజకీయనాయకులు లేవైన, వేర్వేరు పక్షములయందు దేకీభావమును కుదుర్చుటకు గావించు ప్రతి ప్రయత్నమును బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రోత్సహించుటకు సిద్ధముగ నున్నారు" అని ప్రకటించిరి. అన్యదేశములవారి వాఙ్మయమును గాంచినపుడు, బ్రిటిషు ప్రభుత్వపు సద్భావమునందు కొంతవిశ్వాసము కలిగియుండవచ్చును. కాని, గాంధీ మహాత్మునితో సంప్రదించుటకు, హిందూమహాసభా నాయకు లగు డా॥ శ్యాంప్రసాద ముఖర్జీగారు కోరిన అనుమతిని నిరాకరించుటవలన, రాజప్రతినిధిగా రా విశ్వాసమును మరల పూర్తిగ ధ్వంస మొనర్చిరి.

శ్యాంప్రసాద ముఖర్జీగారు ఈ సంప్రదింపులను వ్యక్తిహోదాలో గావించుట లేదు. ఈ దేశము నందు ప్రధానమగు మూడు రాజకీయపక్షములలో నొకటియగు హిందూమహాసభ కార్యవర్గము తరపున నతడీ ప్రయత్నమునకు పూనుకొనెను. భారత రాజకీయ పక్షములయందు ఏకీభావము కుదుర్చుటకు ముఖర్జీగారివలె అన్ని విధములను తగినవ్యక్తి లభించుట దుస్సాధ్యము. దీనికి ముందుగ రాజప్రతినిధితోడను, ఇతర రాజకీయ ప్రముఖులతోడను, ముస్లింలీగు అధ్యక్షుడగు జిన్నాగారితోడను గూడ సంప్రదించెను. ఈ సంభాషణల ఫలితముగ, సమాధానప్రయత్నములు ఫలవంతము గానచ్చునను విశ్వాస మేర్పడినపిదప గాని ముఖర్జీగారు మహాత్మునితో సంభాషించుటకు అనుమతిని గోరియుండలేదు. ఇదివర కెటు లున్నను, ముస్లింలీగు నాయకుల వైఖరియందు పుడు కొంత సమాధాన భావ యలు గన్పించుచున్నవి. ముస్లింలీగు ప్రముఖులలో నొకరగు జఫర్ అలీగారు భారత శాసనసభయందు ప్రసంగించు, కాంగ్రాగారములయందలి కాంగ్రెసునాయకులతో రాయబారములు సాగించు టవసర మని వెల్లడించెను. సర్వ్రూ-జయకరుగార్లు నిన్న గావించిన ప్రకటనయందు గూడ, అట్టి సూచననే గావించి యుండిరి. మహాత్మునితో సంభాషించుట కిపుడు ముఖర్జీగారికి అనుమతిని నిరాకరించుటవలన రాజప్రతినిధిగా రి సమాధానప్రయత్నముల నన్నిటిని ఒక్కమారుగ త్రోసిరాజుచేసిరి.

రాజప్రతినిధి అవలంబించిన ఈవైఖరి, భారతీయుల యందును ఇతరదేశములయందలి ప్రజలయందును గూడ, భారతరాజకీయపక్షములలో ఇపుడుఏకీభావముకుదుర్చు ప్రయత్నములు ప్రభుత్వమునకేమాత్రము ఇష్టములేదను అభిప్రాయము వ్యాపించుట నిశ్చయము. ఇటీవల పార్లమెంటునందు జరిగిన చర్చలగురించి వ్యాఖ్యాన మొనర్చుచు "సివిలు అండ్ మిలిటరీ గజెటు" గూడ "బ్రిటిషు ప్రభుత్వ మీ దేశమున ఒకవైపున, ప్రజలలో విభేదములను ప్రోత్సహించుచు, మరియొకవైపున ఆ విభేదములనే, భారతీయులకు స్వాతంత్ర్యమును నిరాకరించుటకు సాకుగ నుపయోగించుకొనుచున్నదనుభావము ప్రజలలో ఏర్పడు"నని హెచ్చరించెను. రాజప్రతినిధిచర్య అట్టి భావమును తొలగించుటకు తోడ్పడదు సరిగదా, దానిని మరింత బలపరచుచున్నది.

## వైస్రాయి కౌన్సిలు భారతీయసభ్యుల విధి

### ప్రతిష్టంభ నివారణ యత్నము

లాలా హరిరామసేటుగారి ప్రకటన

లక్నో, సెప్టెంబరు 17:—

భారత హిందూమహాసభ కార్యసంఘ సభ్యులలో వకరైన లాలాహరిరామసేటుగారి లాసు వక్తప్రకటన చేశారు.

"మహాసభ వుపసంఘమువారు గాంధి మహాత్ముడు మొదలైన నాయకులతో మాట్లాడుటకు యిండియాదొరతనమువారు సమతి నియ్యలేదని పత్రికలలో ప్రకటించబడెను.

రాయబారాలనుసరిగా జరిపినయెడల వివిధ పార్టీలకు సమాధానము కుదురుతుందన్న గట్టి అభిప్రాయము ఢిల్లీలో జరిగిన చర్చలలో నేను కూడా పాల్గొనుటవల్ల నాకు కలిగింది. ప్రాముఖ్యతగల కొన్ని రాజకీయపార్టీల వారు తమభాగ్యతల నిపుడు స్థిరంచుట వలన మా కధికమైన ప్రోత్సాహము కలిగింది. సమాధానమును కుదుర్చుకోవలె నని అన్ని పార్టీలవారును ముఖ్యముగా కోరుతున్నారు. నిజస్థితిని పీరందరును యిప్పుడు సరిగా తెలుసుకున్నారు. దేశంలో కొన్నివారాలనుంచి జరుగుతూవున్న మిక్కిలి హానికరములైన అల్లరులవల్ల రాయబారాలద్వారా సమాధానమును కుదుర్చుకోవలెనన్న కోరిక అన్నిపార్టీలవారికిన్ని సహజముగానే కలిగింది. ఇటువంటి సమయంలో మహాసభప్రతినిధులు కాంగ్రెసు నాయకులతో మాట్లాడుటకు దొరతనమువారనుమతినియ్యకపోవుట నొప్పరురదృష్టమే. ఇందువల్ల సమాధానము కుదరకుండా చేయుటకు దొరతనమువారే బాధ్యులవుతున్నారు. పికీలాసు చేయుటకు తగిన కారణ మేదీ కూడా కనబడుటలేదు.

రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగా వున్న భారతీయులు యీ విషయంలో గట్టి ప్రయత్నము చేయుటకు తగిన సమయం యిప్పుడు యేర్పడ్డది. కాంగ్రెసు నడచి వేయుటకు పిరు మనఃపూర్వకంగా అంగీకరించా రని చర్చిలు అమెరీగార్లు మొదలైనవారు చెబుతున్నారు. ఇది నిజమే అయిన యెడల రాజకీయపార్టీలలో సమాధానము కుదిరేలాసు చేయవలసిన బాధ్యతకూడా వీరిమీదనే వున్నది. బ్రిటిషు గవర్నమెంటుకున్న రాజప్రతినిధికిన్ని హృదయపరివర్తనము కలుగవలెను. ఇందుకు భారతసభ్యులు సర్వశక్తులను వుపయోగించవలెను. మహాసభ అధ్యక్షుడు యితరపార్టీలనాయకులతో దీనినిగురించి ఆలోచించవలెను. ఇండియాప్రభుత్వంవారు మహాసభ ప్రతినిధులకు అనుమతినిచ్చేలాసు వీరందరున్ను కలసి నిమ్మర్గగా రాజప్రతినిధిని కోరవలెను. ప్రస్తుతస్థితి యీరీతిగా దీర్ఘకాలముండగూడదు. ఉండజాలదు, వెంటనే సమాధానం కుదరవలెను. దీనివల్ల యిండియాకున్ను బ్రిటిషు మిత్రమండలి దేశాలకున్నుకూడా చాలా మేలుకలుగుతుంది. (అ. ప్రె.)

# స్టాలినుగ్రాడు

## నగరవీధులలో పోరాటము

### క్రొత్త రషియనుసేనలు వచ్చుచున్నవి

### స్టాలినుగ్రాడు పడిపోయినచో రెండవరంగము ప్రారంభించుట కష్టతమమగును

మాస్కో, సెప్టెంబరు 17:—

**స్టాలినుగ్రాడు నగరవీధులలో జర్మనులు ప్రవేశించిరని రషియను ప్రకటనలో కలదు. యుద్ధము ఘోరముగా జరుగుచున్నది. జర్మనులు 4 లక్షల సేనను, 2 వేల టాంకులను, వెయ్యివిమానములను ఉపయోగించుచున్నారు నగరరక్షణకుగాను క్రొత్త రషియనుసేనలు వచ్చినవి.**

### స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, సెప్టెంబరు 17:—

స్టాలిన్గ్రాడుకు ఉత్తరమున పరిస్థితులను గురించి రషియను ప్రకటన:—

"స్టాలిన్గ్రాడునగర పశ్చిమోత్తర సరిహద్దులోనున్న జర్మను సేనలలో కొన్ని నగరవీధులలోనికి త్రోసుకొని రాగలిగినవి. ఉభయపక్ష సేనలు ఎదురుపడి యుద్ధము చేయుచున్నవి. రోజు రోజంతయు రషియనులు శత్రుసంహారమొనరించి శత్రుసేనలు జనుకకు పోవునట్లు చేయగలిగిరి. 2 రోజులలో సుమారు 15 వేల మంది జర్మను సైనికు లీల్గిరి. ఒక రషియను సైనికదళము చాలా శత్రుబాంబులను మట్లించెను. శత్రుపుంజ సైనికదళము యూనత్తు ఒక చోట నిశ్శేషమైనది. బాహాబాహియుద్ధములలో 650 మంది శత్రుపీరులు హతులైరి."

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతము:—

"స్టాలిన్గ్రాడు నగరవీధులలో మాత్రమే కాక, నగరమున కుత్తరమున కొలనిమీరమునున్న కొండలదగ్గర ఇంకను యుద్ధము సాగుచున్నది. విమానముల రొదయు మరఫిరంగుల ధ్వనులును ఒక్కనిమిషమైనను వినబడకుండుటలేదు. నగరములో ప్రవేశించుటకై కదినలుపురంగుగల శత్రుటాంకు సముదాయములు సిద్ధముగానున్నవి. శత్రుటాంకులు వచ్చుమార్గములన్నిటిలో టాంకు విధ్వంసక పరికరములు గల ఆరితేరిన రషియను సైనికులు కందకములలో పొంచియున్నారు. స్టాలిన్గ్రాడును ముట్టడించుటకు శత్రువు పూనుకొనుచో ఎంతకాలమైనను లొంగకుండ నిలబడుటకు వలయునంత ఆహారసామగ్రిని యుద్ధసామగ్రినిచేర్చుకొనుట ముఖ్యమని రషియనుపత్రిక యస్ట్రెడ్ స్టార్ హెచ్చరించుచున్నది.

### ప్రస్తుతస్థితి

స్టాలిన్గ్రాడు ఉత్తర సరిహద్దునుండి వచ్చి నగరవీధులలోని భవనముల నాక్రమించిన శత్రుసేనలు చాలావరకు మట్టుపెట్టబడినవని ధైర్యముగా చెప్పవచ్చును. చాలా శత్రుసేనలు ఇంకను నగర సరిహద్దువద్దనే యున్నవి. నగరమునకు క్రొత్త రషియను సేనలు వచ్చుచున్నవి. రషియాలోని ఇతర భాగములతో ఎట్టిసంబంధము లేకుండ నగరమును శత్రువు చుట్టివేయగలుగలేదు. ప్రతి ఇంటిలో నిండియున్న రషియను సైనికులు శత్రుసేనలను మరఫిరంగి గుండ్లు పుష్కలముగా కురిపించి తెగటార్చుచున్నారు. ఇళ్లలోదాగినది తమవారో రషియనులో తెలియక జర్మనులు జర్మనులమీద నే గుండ్లు ప్రేల్చుకొనుట మాటిమాటికి జరుగుచున్నది.

నగరదర్శనము కాగానే, జర్మనులకు యెక్కడలేని ఉత్సాహము కలిగెను. తమవారి శవముల కుప్పలమీదను విరిగిపడిన తమ టాంకుశకటములమీదను నడచి ముందుకు సాగిరి.

నగరఉత్తరభాగము, నగరమునకు కొలనిదూరమున నున్న కొండల ప్రదేశము ఇవి రెండును ఇచ్చట యుద్ధభూములుగా నూరినవి.

### నగరదక్షిణమున

నగర ఉత్తరభాగమున స్థితిగతు లీరీతిగా నుండగా, నగర దక్షిణమున శత్రుటాంకులనేకము నాశన మయ్యెను.

### పడమటిసరిహద్దువద్ద పోరాటం

స్టాలిన్గ్రాడు పడమటి సరిహద్దులో నున్న విమానాశ్రయము జర్మనులచేతిలో నుండి మరల జారిపోయెను. ఇచ్చట సైనికావాసములు ఒకకోటలపంక్తి రషియనుల స్వాధీనమయ్యెను.

### క్రొత్త రషియను సేనలు-ఇటాలియను ప్రకటన

రోమ్, సెప్టెంబరు 17.—

విమానములపై చాలా రషియను సేనలు స్టాలిన్గ్రాడుకు వచ్చుచున్నవని ఇటాలియను రేడియో ప్రకటనలో కలదు.

### వాతావరణ స్థితిలో మార్పు

నగరమువద్ద వాతావరణము మారిన విషయము చలిమంచు ప్రారంభమైనదనియు, ఇందువల్ల జర్మనులకు గొప్ప ఇబ్బంది ఏర్పడునని యు సమాచారము తెలియవచ్చినది.

### మొత్తం జర్మను బలము

సుమారు 4 లక్షల జర్మనుసేన 2 వేల టాంకులు వెయ్యి విమానములు నగర ప్రాంతమున అన్నివైపుల 2½ రోజుల నుండియు రషియనులపై అతి భీకరముగా విజృంభించుచున్నవి. జర్మనువిమానములు వేయు బాంబుల పరంపరలవల్ల విపరీతనష్టమునకు లోనగుచుండియు రష్యనులు కందకములలో స్థిరపడి తమస్థానమును విడుటలేదు. జనుకకు తప్పటలేదు. శత్రువిమానబాంబులు మమ్మరముగా నున్న సమయమున బ్రిటనులో బ్రిటిషువైమానికు లొక్కొక్కరు రోజుకు మూడు నాలుగుసార్లు శత్రువైమానికులతో పోరిన రీతిగానే రషియను వైమానికులును ఇప్పుడు అత్యంత దేశభక్తితో ఎంతటి శ్రమకైనను ఓర్చుచున్నారు. నగరములో రషియను విమానములు శ్రేణులు గట్టి మూడు వరుసలుగా ఆకాశవీధులలో సంచరించుచు నిరంతరము కాపు కాయుచున్నవి."

### రెండవరంగం కష్టతమమగును

స్టాలిన్గ్రాడు శత్రువశమైనచో మిత్రమండలికి కలుగనష్టమును రాయిటరు వ్యాఖ్యాత ఇట్లు చర్చించుచున్నాడు:—

"స్టాలిన్గ్రాడు శత్రువశమైన తర్వాత యూరోపు పశ్చిమభాగములో ఫ్రాన్సు మొదలగు దేశములపై దండెత్తి జర్మనీకి రెండవరంగము కల్పించుట బ్రిటనుకు చాలా కష్టమగును. రషియాలో యుద్ధమును స్టాలిన్గ్రాడుతో ఆపి, జర్మనులు రషియాలోనితమ సేనలను యూరోపు పశ్చిమభాగమునకు కొనివచ్చి బ్రిటిషువారిని ప్రతిఘటించ గలుగుదురు. స్టాలిన్గ్రాడును వాల్గా ప్రాంతమునుజర్మనులు ఆక్రమించినచో రషియను బలము చాలా సన్నగిల్లును. కాబట్టి జర్మనుసేనలు కొన్ని రషియానుండి యూరోపు పశ్చిమభాగమునకు పోయినను, రషియనులు పెద్దయెత్తున విజృంభించి కలవరము కలిగింతురని జర్మనులు భయపడవలసిన అవసర ముండదు.

పడమటి యూరోపులో దిగి జర్మనీని వేధించుప్రయత్న మీవిధముగా కష్టతమమైనచో, మిత్రమండలి చేయదగ్గ కార్యములిక రెండు మాత్రమే మిగులును. అవి ఏవనగా మధ్యధరాసముద్రములో ఆధిపత్యము సంపాదించి ఇటలీపై దండెత్తుట, టూర్కు ప్యాపై జపాను దండెత్తకుండ జపానుకు ఇతర చోట్ల తగిన వత్తిడి కల్పించుట. మధ్యధరాసముద్రాధిపత్యమునకు ఫ్రాన్సు అడ్డము వచ్చినను మిత్రమండలి లక్ష్యపెట్టరాదు."

### కాకసస రంగం

కాకసస పడమటిభాగములో నవరాసిస్కుకు దక్షిణమున రషియను నౌకాదళ సైనికులు జర్మనుల నెదిరించి తరిమివేసిరి.

కాకసస కూర్పుభాగమున మజ్జాక్పదేశములో సెలిరనది దక్షిణతీరము మీదుగా గ్రాజ్ని పెట్రోలియంగనులను చేరుకొనుటకు శత్రువు త్వరపడుచున్నాడు. కాని శత్రునష్టము చాలా ఎక్కువగా నున్నది. 800 మంది జర్మను లొకచోట మరణించిరి. దక్షిణతీరమునన్న గొప్ప రషియను సేనలో కొంతను ఉత్తరతీరమున కాకర్షించుటకై జర్మనులు ఉత్తరతీరమున పురోగమనము ప్రారంభించిరి.

### ఇతరరంగములు

మాస్కోరంగంలో రెజెవువద్దగల జర్మను సేనానియను రిటావుగారు మరణించిరి. ఒకచోట మొదట రషియనులు కొంతసేపు వెనుకకు తగ్గినను తిరుగుదాడి ఫలితంగా మరల యథాస్థానముల నాక్రమించిరి.

పరోసెజారంగంలో మూడు జర్మను పటాలములు నిర్మూల మయ్యెను.

## యుగోస్లేవియాలో తిరుగుబాటు

జీనీ, సెప్టెంబరు 17—

యుగోస్లేవియాలో బాస్నియా రాష్ట్రపశ్చిమభాగములో జర్మను- అనుకూలమగు ప్రభుత్వమునకును, మిహాలావిచ్‌గారి నాయకత్వమున దేశభక్తులకును పెద్దయుద్ధం సాగుచున్నదని తెలిసినది.

## అ॥ భా॥ పత్రికా సంపాదకుల సంఘసభలు

### తేదులు మార్చబడుట

### కన్వీనరు ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 17:—

కన్వీనరు కే. ఎస్. సాహానీగారు లాసు ప్రకటించారు.

"బొంబాయిలో భారతపత్రికా సంపాదకుల స్థాయిసంఘసభయున్ను సర్వసభ్యుల సభయున్ను సెప్టెంబరునెలలో జరుగునాయని యిదివరకు ప్రకటించబడెను. తేదీలను మార్చవలెనని సభ్యులలో చాలామంది కోరారు గాన తేదీ లీరీతిగా మార్చబడెను.

బొంబాయిలో అక్టోబరునెల 3-4 తేదీలలో స్థాయిసంఘసభ జరుగుతుంది. 5, 6 తేదీలలో సర్వసభ్యసభ జరుగుతుంది. ఈ సభలకు రాగోరు సభ్యులు వారితేదీని బొంబాయి వచ్చేదిన్నీ బొంబాయిలో తమ అడ్రెసును నాకున్న బొంబాయి కన్వీనరు కే. శ్రీనివాసను (ప్రీప్రెసు జర్నలు కౌంట్లు లయము బొంబాయి) గారికిన్నీ తెలుపగోరుతాను. సభ్యులకు విడి విడిగా నోటీసులు పంపబడవు."
(అ. ప్రె.)

## నిర్బంధవిధాన ప్రతికూల దినము

### ఈ నెల 25 వ తేదిని దేశమందంతట జరుపగోరుట

కలకత్తా, సెప్టెంబరు 17:—

నేడు రాత్రి యిక్కడ మృణాలకాంతి ఘోసుగారి అధ్యక్షతక్రింద బెంగాలు ట్రేడుయూనియను కాంగ్రెసు కాన్సిలుసభ జరిగింది. ఆ సభలో యీ రీతిగా వక తీర్మానము చేయబడెను.

"ఈనెల 25వతేదీని దేశమందంతటను నిర్బంధవిధాన ప్రతికూలదినమును జరుపవలెను. అన్ని ట్రేడుయూనియనులవారున్ను యీసభలను యేర్పాటుచేయవలెను" అన్నే తీర్మానము నాగపూరులో జరిగిన భారతట్రేడుయూనియనుకాంగ్రెసు జనరలుకౌన్సిలు సభలో ఆమోదించబడెను గనక బెంగాలులో అన్ని ట్రేడుయూనియనులవారున్ను యీనెల 25వ తేదీని యీసభలను జరుపవలెను. నాగపూరు సభలో ఆమోదించబడిన తీర్మానములను అన్నిసభలలోను స్థిరపరచవలెను. కఠినవిధానముపట్ల ప్రసమ్మతిని తెలుపవలెను. కాంగ్రెసునాయకుల నందరినీ వెంటనే వదలవలెననిన్నీ దేశ రక్షణమునకు శ్రేష్ఠములైన యేర్పాటులనుచేయుటకు వెంటనే జాతీయప్రభుత్వము నేర్పరచవలెననిన్నీ కోరవలెను."
(అ. ప్రె.)

## తూర్పు ఆసియాలో జపాను విజృంభణ

### ఇండియామీదనో? సైబీరియామీదనో?

న్యూయార్కు, సెప్టెంబరు 17:—

జనరలు షుర్రోహాటాగారు చేసిన ప్రకటనలో తూర్పుఆసియాఖండము జపాను సేనలకు ప్రధానయుద్ధరంగము కాగలదు. అని చెప్పియుండిరి. దీనినిబట్టి చూడగా పాలమునుదీవులపై జపాను సేనలు తమబలము నంతను ప్రయోగించదలంచియున్నదని అమెరికాలో అనుకొనుచున్నారు. మరికొందరు అమెరికనులు బహుశః ఇండియామీదనో సైబీరియామీదనో జపానుసేనలు విజృంభించునని ఊహించుచున్నారు.

మదరాసు, సెప్టెంబరు 15:—

శ్రీ వేపా పార్థసారథిగారు సర్ వేపా రామేశంగారి కుమారుడు నేడు అడ్వకేటుగ హైకోర్టులో చేర్చుకొనబడిరి.

## హిందూ యునివర్సిటీ వైస్ ఛాన్సలరు పదవి

బెనారెసు, సెప్టెంబరు 17:—

సర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు హిందూయూనివర్సిటీ వైస్-ఛాన్సలరుగా మళ్లీ రెండోమారు ఎన్నుకోబడిరి.

## గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ ఆలస్యం

మదరాసు, సెప్టెంబరు 18:—

ఈవాళ సాయంత్రం చెన్నపురికి వచ్చే గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ 7 గంటలసేపు ఆలస్యంగా వచ్చు నని తెలియుచున్నది.

## తెనాలిలో స్త్రీలకు కఠినశిక్షలు

తెనాలి, సెప్టెంబరు 17:—

తెనాలి సబుకోర్టులో ప్రవేశించి నిషేధకర పత్రములు, గాజులు, పుష్పములు, స్త్రీ దర్శకపుర్యోగస్థులకు పంచిపెట్టుటకై వచ్చిన శ్రీమతి కొడాలి కమలాంబ (మోపర్రు) పండిత మదనమోహన విద్యాధర్ గారి భార్య ఆర్యసమాజ ప్రచారక శ్రీమతి శాంతాదేవి (తెనాలి) శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ హిందీ ప్రచారక్ గారి భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మ (తెనాలి) గార్లను తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తెనాలి డిప్యూటి కలెక్టరు శ్రీ పి. శివశంకరంపిళ్లెగారివద్ద ఇండియా రక్షణ చట్టం ప్రకారం కేసుదాఖలుచేసిరి. కలెక్టరుగారు విచారించి శ్రీమతి కొడాలి కమలాంబగారికి 15 మాసములు శ్రీమతి శాంతాదేవిగారికి 1 సంవత్సరం శ్రీమతి చిట్టూరి. అన్నపూర్ణమ్మగారికి 1 సంవత్సరం కఠినశిక్షలు విధించిరి పైము స్గురిని రాయవేలూరు తీసికొనిపెళ్లిరి.

తెనాలి డిస్ట్రిక్టు మున్సబుకోర్టులో ప్రవేశించి నిషేధకరపత్రములు పంచినారని శ్రీమతి వాసిరెడ్డి అఖిలాండమ్మ (చేబ్రోలు) శ్రీమతి పెనుమర్తి శేషమాంబ (తెనాలి) శ్రీమతి కల్లూరి తులసమ్మ (పెదరావూరు) గార్లను తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తెనాలి డిప్యూటికలెక్టరుగారివద్ద ఇండియా రక్షణచట్టం ప్రకారం కేసును దాఖలుచేసిరి. డిప్యూటికలెక్టరు శ్రీ పి. శివశంకరం పిళ్లెగారు విచారించి పైముగ్గురికి ఒక్కొకరికి 16 మాసములచొప్పున కఠినశిక్ష విధించిరి. పైముగ్గురిని రాయవేలూరు తీసికొనిపెళ్లిరి.

## ఆంధ్రక్రైస్తవ కళాశాల పికెటింగు అరెస్టులు

గుంటూరు, సెప్టెంబరు 16:—

ఈ దినము ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాల తరగతులకు చాలమంది విద్యార్థులు హాజరుకాలేదు. ఆంధ్రవిశ్వవిద్యాలయ అధికార వర్గమువారు, విద్యార్థుల బంధువులకు ఈ విషయమును గూర్చి వ్రాసినట్లు తెలియుచున్నది.

ఆంధ్రక్రైస్తవ కళాశాలకు కూడా చాలమంది విద్యార్థులు హాజరుకాలేదు.

ఈ దినము ఆంధ్రక్రైస్తవ కళాశాల "పికెట్టు" చేసినందుకు, శ్రీయుత్ యు. యస్. రామదాసు (ఆంధ్ర విశ్వవిద్యాలయపు) కళాశాల విద్యార్థి, యి. వి. రమణమూర్తి (ఆంధ్ర విశ్వవిద్యాలయపు కళాశాల విద్యార్థి.)

శ్రీమతులు మునగపాటి ఆర్. పున్నమ్మ, సి. మాణిక్యమ్మ, ఉన్నవ కల్యాణి, జి. మహాలక్ష్మి (శారదానికేతము, గుంటూరు) అరెస్టుచేయబడిరి. గుంటూరు సబ్ జైలులో నుంచబడ్డారు.

## వడ్లపట్ల గంగరాజుగారి అరెస్టు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 17:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘ సభ్యులగు వడ్లపట్ల గంగరాజుగారు, ఎం.ఎల్.సి. (కొవ్వలి) నిన్న పూరీప్యాసెంజరులో రాజమండ్రి వెళుచుండగా యిచటి పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరుగారు నిన్న తాడేపల్లిగూడెం రయిల్వేస్టేషనులో ఇండియా రక్షణ చట్టముక్రింద అరెస్టుచేసినారు.

నిన్న సాయంకాలము గంగరాజుగారిని ఏలూరులో డిసైస్ చేయ తీసుకుపోయిరి.

యితీవల అరెస్టయిన (చింతలపూడి తాలూకా) బండిగంగాధర వెంకటప్పారావుగారు క్షయవ్యాధి రోగులచే విడుదలపొందినట్లు తెలుస్తోంది. (స్వ. వి.)


## గుంటూరు హిందూ కాలేజి — హిందూ హైస్కూలు కమిటీ

హిందూకాలేజికి హిందూహైస్కూలుకు సమీపమందున్న గాంధిపార్కువద్ద కాల్పులు జరిగినది మొదలు ఈ పట్టణములోను అందులో ముఖ్యముగా ఈ కాలేజియొక్కయు స్కూల్లయొక్కయు బాలురకు, వారల తల్లిదండ్రులు పోషకులకు కలిగిన భీతాహమునుబట్టిన్ని పోలీసువారు స్కూలులోనికి కాలేజిలోనికి బాలురను గుర్తించుటకు రాగలరని తెలియపరిచినందున ఈ సంస్థలలో ఆపని జరుగునెడల వారలకు భీతాహము హెచ్చగునని తలంపుతో ఇంతవరకు ఈసంస్థలు మూసియుంచవలసివచ్చినది. ఇప్పుడు పోలీసువారు సంస్థలలోనికి రారని తెలియవచ్చినది. కాన ఈ విషయము అందరకు పల్లడిగా తెలుపుటకై సంస్థలు రేపు ఎప్లుండి, అనగా సెప్టెంబరు 17, 18 తేదీలుకూడా మూసియుంచి శని, ఆదివారములు, (19, 20 తేదీలు) సెలవుదినములే అయినందున సోమవారము (21-9-42) నుండి సంస్థలు తెరువ నిశ్చయించబడినదని యిందుమూలముగా తెలియపరచడమైనది.

నేకా లక్ష్మీనరసింహం,
ప్రెసిడెంటు, 16-9-42.